

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 19, అక్టోబర్ 2025 పేజీలు - 8

# సాగర్‌లో ఏపీ గవర్నర్ పర్యటన







నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ శని వారం కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్‌ను సందర్శించారు. వీరి రాక సంద ర్భంగా స్థానికంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ముందుగా వీరు స్థానికంగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్లే గ్రౌండ్లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరుకోగానే వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్‌లు గవర్నర్ దంపతులకు పుష్పగు చ్ఛమిచ్చి ఘన స్వాగతం పలికారు. వీరు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, నేరుగా స్థానిక లాంచి స్టేషన్‌కు బయలుదేరి నాగార్జున కొండను సందర్శించి అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలు సుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం తెలంగాణ పర్యాటక శాఖ విజయ విహార్ గెస్ట్ హౌస్‌లో బస చేసి తిరిగి ఆదివారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ బయలుదేరనున్నారు.

# నల్గొండ జిల్లాలో బంద్ సక్సెస్

**- డిపోలకే పరిమితమైన బస్సులు - ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**

**- జిల్లా అంతట ధర్నాలు, రాస్తారోకోలు**

నల్గొండ జిల్లా బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి దానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ "బందు ఫర్ జస్టిస్ " పేరిట బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు శని వారం చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంధువులు భాగంగా నల్గొండ జిల్లాలో బంద్ ప్రశాం తంగా ముగిసింది. ఉదయం నుంచి బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, వామపక్ష పార్టీలు, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు రోడ్లపైకి వచ్చి నిరసనలు, ధర్నాలు చేపట్టారు. ఉదయం నుండి ఆర్టీసీ డిపోల వద్ద బస్సులను అడ్డుకున్నారు. దీంతో జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. రవాణా సౌకర్యం లేక ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని పలు ప్రాంతాల్లో క్యాబ్లులు, కార్లు, ప్రైవేట్ రవాణా వాహనాల డ్రైవర్లు ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నా రని పలువురు వాపోయారు. ఏదేమైనప్ప టికీ నల్గొండ జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ, నల్గొండ డిపోలో నుండి ఒక్క బస్సు కూడా బయటకు వెళ్ళనీయ కుండా అడ్డుకున్నారు. ఏదేమైనప్పటికీ బంద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది.







# ఆర్టీసీ బస్సులు ప్రయాణం సురక్షితం

**ఆర్డీవో అశోక్ రెడ్డి**



నల్గొండ జిల్లా బ్యూరో

నల్లగొండ రీజియన్ ట్రైనింగ్ హాల్ నందు శనివారం దసరా స్పెషల్ లక్కీ డ్రాలో విజేతలు అయినా వారికి నల్గొండ రీజినల్ మేనేజర్ అద్వర్యంలో ఘనంగా సత్కారం చేయబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో వై.అశోక్ రెడ్డి పాల్గొని విజేతలకు చెక్‌లు పంపిణీ చేశారు. సెప్టెంబర్ 27 నుండి 6 అక్టోబర్ వరకు డీలక్స్ సూపర్ లగ్జరీ బస్‌లలో ప్రయాణించి బాక్స్‌లో వేసిన టికెట్‌ల లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేసినారు. మొదటి బహుమతి రూ 25,000 వై.రాము గెలుచుకున్నారు వారు మిర్యాలగూడ డిపో డిలక్స్ బస్సులో హుజుర్‌నగర్ నుండి మిర్యాలగూడ వరకు ప్రయాణం చేశారు. రెండవ బహుమతి రూ 15,000/- అనసూర్య గెలుచుకున్నారు. వారు హైదరాబాద్ నుండి దేవరకొండ వరకు దేవరకొండ డిపో డిలక్స్ బస్‌లో ప్రయాణించారు. మూడవ బహుమతి రూ.10,000 తోటపల్లి బాలమణి గెలుచుకున్నారు వారు తిరుపతి నుండి దేవరకొండ డిపో సూపర్ లగ్జరీ బస్సు లో ప్రయాణించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం అని అందరు బస్‌లలో ప్రయాణించి సురక్షితముగా గమ్యాస్థానాలకు చేరాలని సూచించారు.

# బీసీ బిల్లుకు మద్దతుగా రాష్ట్ర బంద్

## వంటావార్పు బందు విజయవంతంగా జరిగినది





హాలియా, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 42% బీసీ బిల్లుకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర బందులో భాగంగా హాలియాలో వంట వార్పు విజయవంతమైన బంధు చేయడం జరిగినది. శనివారం ఉదయం హాలియా సెంటర్లో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో వంట వార్పు సంపూర్ణ బంధు కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్. నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో విద్యా ఉద్యోగ సామాజిక ఆర్థిక ఆరోగ్య విధానాల పైన జనగణన, కుల గణన పైన 42% శాతం బీసీ రిజర్వేషన్లు ఉండాలని శాసనసభలో ఆర్డినెన్స్ ప్రవేశపెట్టి ఆమోదం కోసం రాష్ట్ర గవర్నర్ వద్దకు పంపితే దానిపైన కేంద్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కార దిశలో ముందుకు వెళ్లనందున జీవో 9 ప్రవేశపెట్టి 42% బీసీలకు స్థానిక సంస్థలలో కల్పించాలని జీవోని ప్రవేశపెడితే జీవో పైన కొందరు కోర్టుకు వెళ్లి కోర్టు ద్వారా జీవో చల్లనేరదని కోర్టుద్వారా వచ్చిన తర్వాత కొన్ని పార్టీలు సంబరాలు చేసుకున్నాయి ముసలి కన్నీరు కారుస్తూ మళ్లీ రోడ్లపైకి ఎక్కి బీసీల మీద ప్రేమ ఉన్నట్టుగా ప్రేమ వలకపోస్తా ఉన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేయవలసిన పని చేయకుండా ముసలి కన్నీరు కారుస్తూ ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర బిజెపి నాయకులు మాట్లాడడం సరైనది కాదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తాంఇప్పటికైనా రాష్ట్ర బిసి ప్రజలందరూ గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారని తెలియజేస్తూ ఈరోజు జరిగిన వంట వార్పు కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, కోట నాగిరెడ్డి, సంఘీభావం తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పిల్లి ఆంజనేయులు, చెవ్వాకుల రాజు, గోర్ల ఈదయ పొదిల కృష్ణ, మజహార్ మొహినుద్దీన్ వెంపటి శ్రీనివాస్, కరెడ్ల నరసింహ, గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కాకునూరి చిన్న నారాయణ, కూరాకుల శ్రీనివాస్, పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, తన్నీరు పుల్లయ్య, కానమోని గౌతం, కాసర్ల గిరి, రాజు, శీను శేఖర్, మహేష్, శ్రీకాంత్ మహేష్ వినోద్ విగ్నేష్ శివ జయ కృష్ణ నితిన్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** రామన్నపేట మండలంలో రాష్ట్ర బీసీ బందు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని విద్య ఉపాధిలో బీసీ సబ్ ప్లాన్ కాంట్రాక్టుల్లో 42 శాతంవాటా హామీ ఇచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడం జరిగింది. అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, అంతటి రమేష్, ఎస్కే చాంద్, నాయకులు కోనూరు శ్రీనివాస్, పోతరాజు శంకరయ్య, మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, గుండాల రాంబా బు, జెట్టి సైదులు, ఎండి ఆజాద్, ముక్కామల నరేందర్, బొడ్డుపల్లి రాజు, మోటి రవీందర్, బొలుగుల కృష్ణ, కేస వీరస్వామి, మోటి నరేష్, వంగాల యాదయ్య, వర్కల రమేష్, నల్ల సైదులు, ఎండి అంజద్, గట్టు శేఖర్, గట్టు నరేష్, గాదె శంకర్, నోముల శంకర్, రాము, నరేష్, రాజు, శంకరయ్య పాల్గొన్నారు.



**నూతనకల్ :** స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని








కోరుతూ బిసి సంఘాల ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన బంద్ మండలంలో విజయవంతం అయ్యింది. బీసీ సంఘాలు తలపెట్టిన బందుకు కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, సిపిఐ(ఎం),సిపిఐ(ఎంఎల్) మద్దతు తెలిపి రాస్తారోకో చేపట్టారు. వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించి మద్దతు తెలిపాయి. 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటాలు కొనసాగిస్తామని బీసీ సంఘం జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మున్న మల్లయ్య యాదవ్, కందాల శంకర్ రెడ్డి, దరిపెల్లి వీరన్న,బంటు బద్రి, బత్తుల జనార్దన్ గౌడ్, బత్తుల సాయిలు గౌడ్, గంటా నాగయ్య, బండపల్లి సాగర్ గౌడ్, బొడ్డుపల్లి అంజయ్య,తోణుకునూరి సైదులు గౌడ్, గాడుదుల లింగరాజు యాదవ్, మొగుళ్ళ వెంకన్న గౌడ్, నకరికంటి వెంకన్న, మహేశ్వరం మల్లికార్జున్, రేసు వెంకటేశ్వర్లు, కణకటి మహేష్, దేశోజు మధు, నెల్లుట్ల మహేష్, లింగాల రామచంద్రయ్య, చిర్ర శ్రీనాథ్ గౌడ్, నారగాని యాకస్వామి, రాజేష్, అశోక్, అనంతుల నాగలింగం, దంతాల వెంకటయ్య, ముత్యం ప్రసాద్, అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని. సమాజంలో మేము ఎంతో అంతే మాకు వాటా కావాలని కోరుతూ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు రాజకీయాలకతీతంగా బీసీ విద్యార్థి,యువజన, తదితర సంఘాల నాయకులు వీధుల గుండా బైకు ర్యాలీ నిర్వహిస్తూ బంద్ చేపట్టారు. బిసి జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వంట వార్పు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు పోచం సోమయ్య, వంగాల సత్య నారాయణ, గుండుగోని రామచంద్రు, పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, యానాల దామోదర్ రెడ్డి,అన్నెపు వెంకన్న, గడ్డం నర్సింహ, బుర్ర శ్రీనివాస్, కలిమెల నర్సయ్య, బొల్లు యాదగిరి, గుండు వెంకట నర్సు, గుదే మధుసూదన్, ఎడ్ల నరేష్, చాపల అంజయ్య,శివార్ల శ్రీనివాస్, అవిశెట్టి అవిల్లిమల్లు, గుంటి సతీష్, సజ్జనం మనోహర్, గనగాని నర్సింహ, మెంట నాగేష్, అంతటి నర్సయ్య,బయ్యాని పిచ్చయ్య, బయ్యాని రాజు, స్వామి రాయుడు, అబ్దుల్ నబీ, విష్ణుమూర్తి, మల్లయ్య, శ్రీధర్ గౌడ్, గోవర్ధన్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



**చిట్యాల :** బిసిల రిజర్వేషన్ విషయంలో కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం ద్వంద



వైఖరి అవలంబిస్తున్నదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో బిసి సంఘాల ఆధ్వర్యంలో జరిపే బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతూ నిరసన ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. బంద్ కు మద్దతు తెలిపే బిజేపి నేతలు గవర్నర్ చే సంతకం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, పామనుగుళ్ళ అచ్చాలు,ఐతరాజు నర్సింహా, శీలా రాజయ్య,యాదయ్య, మెట్టు పరమేష్, అక్కెనపల్లి నాగయ్య,మాదరబోయిన వెంకన్న, కోనేటి రాములు, పాలమాకుల అర్జున్,రూపని ఇద్దయ్య,రుద్రరపు పార్వతమ్మ, రమాదేవి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



**చిట్యాల :** బీసీ రిజర్వేషన్స్ సాధన కోసం శుక్రవారం తలపెట్టిన బీసీ బంద్‌ను ఘనవిజయవంతం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు, నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు, యువత అందరికీ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కుల కోసం, అభివృద్ధి కోసం ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అప్రతిహతంగా స్పందించి బంద్‌ను విజయవంతం చేశారు. ఇది బీసీ సమాజ ఏకతకు ప్రతీకగా నిలిచింది. బీసీ సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, 42% బీసీ రిజర్వేషన్లు, ఆర్థిక హక్కులు, విద్యా అవకాశాల పరిరక్షణకు స్పష్టమైన విధాన నిర్ణయాలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ విజయవంతమైన బంద్‌లో భాగమైన ప్రతి ఒక్కరికి మరోసారి ధన్యవాదాలు. బీసీ సమాజ ఐక్యతతో భవిష్యత్తులో కూడా మన హక్కుల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నాము.

**మునుగోడు :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేంత వరకు బీసీ సమాజం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తుందనీ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీ బంద్ ను మండల వ్యాప్తంగా శనివారం పార్టీలకు అతీతంగా ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బీసీ బంద్ ను అఖిల పక్ష పార్టీలతో కలిసి బీసీ నాయకులు పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి 42 శాతం రిజర్వేషన్ అనివార్యం అన్నారు. బీసీలకు స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాలు చేస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ అమలుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీల బీసీ సంఘ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్,బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు,బీజేపీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య యాదవ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం కురుమ,బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్,సీపీఐ పార్టీ మండల అధ్యక్షుడు చాపల శ్రీను,%గూాKఖీ% జిల్లా కార్యదర్శి తీర్పరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సీపీఐ పార్టీ బీసీ హక్కుల సమితి జిల్లా నాయకులు ఈదులకంటి కైలాష్,మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న,వట్టికోటి శేఖర్, పాలకూరి నర్సింహ గౌడ్,మాధగోని రాజేష్ గౌడ్,మారగొని అంజయ్య, ఎడవెల్లి సురేష్ కుమార్,బోలుగురి నర్సింహ, శ్రీనువాస్,మాలిగా యాదయ్య, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బుడిగపాక లింగస్వామి,నేరటి మల్లేష్, తాటికొండ సైదులు,జిట్టగొని యాదయ్య, జక్కల శ్రీను, జాల వెంకన్న,పగిల్ల బిక్షం,సాగర్ల లింగస్వామి,మేడి యాదగిరి, నడింపల్లి యాదగిరి,దర్శనం వేణు,మాదగోని నరేందర్,పందుల పాండు,దోటి కరుణాకర్, మాల మహానాడు సంఘం నేతలు బేరీ గురుపాదం,జంగిలి సాంబయ్య, మాదగోని రుషికేశ్ గౌడ్,బండారు శ్రీనివాస్ ,బొల్లం సైదులు,బండారు శంకర్ పాల్గొన్నారు.



# డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరిన శాగ రాజ్యలక్ష్మి

### ఏఐసీసీ పర్యవేక్షకులు, ఒడిస్సా రాష్ట్ర మాజీ మంత్రి శరత్ రౌత్‌కు వినతిపత్రం అందజేసిన రాజ్యలక్ష్మి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తన పేరును యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి పరిశీలించాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే చల్లూరి పోచయ్య కూతురు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శాగ లాజరస్ సతీమణి శాగ రాజ్యలక్ష్మి కోరారు. శనివారం యాదగిరిగుట్టలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఏఐసిసి పర్యవేక్షకులు ఒడిస్సా రాష్ట్ర మాజీ మంత్రి శరత్ రౌత్‌కు ఈ మేరకు ఆమె వినతిపత్రం అందించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన భర్త కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడని, ఆయన జీవితం అంతా కాంగ్రెస్ పార్టీకి అంకితం చేసి పని చేశారని అన్నారు. తన భర్త శాగ లాజరస్ కాల్వపల్లి సర్పంచ్‌గా 1988లో పని చేశారని, ఆలేరు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి 1989లో పోటీ చేశారని తెలిపారు. ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా 1990లో పని చేశారని, ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా జనరల్ సెక్రటరీగా 1991లో ఆయన బాధ్యతలు నిర్వహించారని చెప్పారు. అదేవిధంగా పిసిసి మెంబర్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1999లో పనిచేశారని, రాజపేట జడ్పిటిసిగా 2001లో ఆయన ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. 2008లో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన ఆలేరు ఎమ్మెల్యేగా పోటీ చేశారని వివరించారు. అదేవిధంగా తన తండ్రి చల్లూరి పోచయ్య ఆలేరు ఎమ్మెల్యేగా 1978 నుండి 1983 వరకు ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించారని అన్నారు. పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి అంకితమై తమ కుటుంబం పని చేసిందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి తన తండ్రి, తన భర్త అందించిన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి కాంగ్రెస్ పార్టీకే అంకితమైన తమ కుటుంబానికి తగిన విధంగా న్యాయం చేయాలని పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు ఆమె తెలిపారు. తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు గాను తనకు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని ఏఐసిసి పర్యవేక్షకులు శరత్ రౌత్ కు వినతి పత్రం అందించామని, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పెద్దలు తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన మౌలిక వసతుల సదుపాయాలను నేడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రారంభించనున్నారు. శనివారం మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి అక్కడ పరిశీలించి ప్రజలు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో బ్యారిగేట్స్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మేతరి యాదయ్య, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, యూత్ నాయకులు కొడాల అల్వాల్ రెడ్డి, జముల వెంకటేష్ గౌడ్, శంకర్ తదితరులు ఉన్నారు.



# అభాగ్యురాలిని ఆశ్రమానికి చేర్చిన సీఐ భాస్కరరావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : నిరాశ్రయంగా వీధిలో పడి ఉన్న ఒక అభాగ్యురాలిని ఆమె కోరిక మేరకు చౌటుప్పల్‌లోని అమ్మానాన్న ఆశ్రమానికి పంపించి యాదగిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కరరావు మరో మారు తన మానవత్వాన్ని ప్రదర్శించారు. తన హామీని నిలబెట్టుకున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఫ్లై ఓవర్ అండర్ పాస్ కింద ఒక పక్కన పడి ఉన్న 70 సంవత్సరాల వృద్ధురాలు (గ్యార నరసమ్మ) దీన పరిస్థితిని గమనించిన జర్నలిస్టు ఆకుల గిరిబాబు గతంలోనే యాదగిరిగుట్ట సీఐ భాస్కరరావుకు ఫోన్ చేసి చేతనైన సాయం అందించాల్సిందిగా కోరిన విషయం.. అప్పటికప్పుడే సిఐ అక్కడికి తరలివచ్చి వృద్ధురాలికి తాత్కాలిక ఉపశమనంగా పండ్లు ఇచ్చిన విషయం పాఠకులకు విధిటమే. ఆ వృద్ధురాలికి కళ్ళు సరిగా కనిపించవు ...రెండు కాళ్లు పక్షవాతంతో ఇబ్బందులు పడుతోంది.. తనను ఏదో ఒక ఆశ్రమానికి పంపించి ఆశ్రయం కల్పించాలని.. ఆదుకోవలసిందిగా ఆమె కోరిన విషయం కూడా పాఠకులకు విదితమే. అప్పుడు హామీ ఇచ్చిన మేరకు గత రాత్రి ఆమెను బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలోని అంబులెన్స్ లో చౌటుప్పల్ లోని అమ్మానాన్న ఆశ్రమానికి తరలించారు. నేరస్తుల పట్ల పోలీసులు ఎంత కఠినంగా ప్రవర్తిస్తారో.. సామాన్య జనుల పట్ల అంతే ఫ్రెండ్లీ పోలీసుగా వ్యవహరిస్తారని మరో మారు సిఐ భాస్కరరావు నిరూపించారు. ఆయన కృషిపట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఒక పోలీసు ..ఒక జర్నలిస్టు తలుచుకుంటే సమాజానికి ఎంత మేలు జరుగుతుందో ఈ సంఘటనే తార్కాణం.

### పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో

# గురువులకు పాద పూజోత్సవం



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి 1986 సంవత్సరపు పూర్వ విద్యార్థులు స్థానిక పెన్షనర్స్ భవన్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. 40 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ తమ తమ స్నేహితులను కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాటి అల్లరిని గుర్తు చేసుకున్నారు ఇప్పటి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని బాల్యపు స్మృతిలను అన్నిటిని నెమరు వేసుకున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా తిరిగి చూసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకున్నారు. అలనాటి మధురస్మృతులను సరదా మాటలను ఎన్నింటినో తలచుకొని భావోద్వేగానికి గురయ్యారు. సహ పంక్తి భోజనాలు చేశారు సరదా ఆటలు ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు కార్యక్రమంలో భాగంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించి అక్షర జ్ఞానంతో తమ భవితకు పునాదులు వేసిన గురువులను ఆహ్వానించి పాదపూజ చేసి గొప్పగా సన్మానించి గురువులపై తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఎంతో విధేయతతో గొప్ప మనసు కలిగి ఉన్నత శిఖరాలను చేరిన తమ తమ విద్యార్థులను చూసి గురువుల కళ్ళు ఆనందభాష్పాలు వర్షించాయి. తమ కళ్ళ ముందే చిన్ని మొక్కలు వంటి విద్యార్థులు పెరిగి పెద్దయి వృక్షాలుగా ఇలా ముందట కనిపిస్తుంటే మనసు నిండిపోయిందని ఇంతకన్నా మాకేం కావాలని మా జీవితం ధన్యమైందని గురువులంతా ముక్తకంఠంతో ఆనందం వ్యక్తపరిచారు. తమ గురువులను సగౌరవంగా సత్కరించుకున్న విద్యార్థులు రోజంతా ఎంతో సంతోషంగా గడిపారు ఇట్టి కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు నరసింహారావు, ప్రభాకర్ రావు, పాండరయ్య, హనుమంతరావు, యాదగిరి రెడ్డి, మోహన్ రెడ్డి, సత్యనారాయణ రాజు, మల్లయ్య, సోమయ్య, 1986వ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు చిట్టిపోలు యాదగిరి, కాకునూరి వెంకటేశం, నక్క శేఖర్, షేక్ జలీల్, కుకుడాల ఆంజనేయులు, మహేందర్, పాల్వాయి శంకర్, గుర్రం శ్రీను, వాడాల వెంకటయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్, వెంకటనారాయణ రెడ్డి, మాల కొండయ్య, నాగిరెడ్డి, చంద్రశేఖర్, గంజి శ్రీను, నరసింహ, రవీంద్రచారి, గంజి శ్రీను, శేఖర్, రవీందర్ రెడ్డి, అశోక్, వెంకట్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఖాజమైన, సైదయ్య, అన్నపూర్ణ, శ్రీదేవి, జ్యోతి, నాగలక్ష్మి, యాదమ్మ, పద్మ, ఆశ బేగం, సులోచన, మంగమ్మ పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ శైలజ పాత్ర అభినందనీయం

### మండల విద్యాధికారి కృష్ణమూర్తి



హాలియా, మేజర్‌న్యూస్ : విద్యార్థుల్లో క్రమశిక్షణ సమయపాలన యూనిఫామ్ ధరించడం లాంటి విషయాలలో విద్యార్థులను టీచర్ శైలజ పాత్ర అభినందనీయం మనీ అనుముల మండల విద్యాధికారి అన్నారు. శనివారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఇటీవల గెజిటెడ్ హెడ్మాస్టర్‌గా పదోన్నతి పొందిన అన్న బత్తుల శైలజకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సన్మానాన్ని కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మానసిక స్థితిని గ్రహించి వారికి విద్యను అందించడంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పలువు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆమె పనిచేసిన కాలంలో ఆమె ద్వారా నేర్చుకున్న పద్ధతులను గుర్తు చేయడం జరిగినది. విద్యార్థులు టీచర్ ద్వారానే మారామని తమ ఉపన్యాసంలో చెప్పడం సంతోషకరమని ప్రతి ఉపాధ్యాయుడు ఈ విధంగా వ్యవహరిస్తే మన పాఠశాలకు మంచి పేరు విద్యార్థులకు ఈ విధంగా బోధన చేయాలని సూచించారు. శైలజ మాట్లాడుతూ బోధన కంటే కేవలం జ్ఞానం అందించడమే విలువలతో కూడుకున్నదై ఉండాలని ఆకాంక్షించారు విద్యార్థులు పిఆర్‌టియుటీఎస్‌యు టిఎఫ్ సంఘాలు పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు నరసింహారెడ్డి రామకృష్ణారెడ్డి వెంకట్రాంరెడ్డి అరవింద్ నోవా రవీందర్ అంజయ్య చంద్రయ్య సైదిరెడ్డి రవి విజయత అలీ నాగేశ్వరరావు సుందరయ్య యుటిఎఫ్ ప్రసాద్ మహిళా ఉపాధ్యాయురాలు పార్వతమ్మ కృష్ణవేణి శ్రీదేవి శకుంతల వసంత మాధవి కల్పలత తదితరులు పాల్గొన్నారు.

# బోరు మిత్ర రైతు అవగాహన శిబిరం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : బోర్ మోటార్ రక్షణ సేవలలో బోర్ మిత్ర సంస్థ ఆధ్వర్యంలో శనివారం రామన్నపేట మండలంలో రైతుల కోసం అవగాహన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. రైతులకు బోరు మోటర్ రక్షణ ప్రాధాన్యత సమయానుకూల సర్వీసులు, బోరుమిత్ర రక్షణ పొంది ప్రయోజనాల గురించి విపులంగా వివరించారు. మోటార్ చెడిపోతే తప్పించుకోవచ్చు గంటల్లో టెక్నీషియన్ సేవలు ఎలా అందుతాయో నిరంతరంగా సాగేందుకు ఈ ప్లాన్ ఎలా సహాయపడుతుందో రైతులకు వివరిస్తూ ప్రత్యక్ష ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు. మండలంలో పలు గ్రామాల నుండి వచ్చిన రైతులు బోరుమిత్ర సేవల పట్ల విశేష ఆసక్తి చూపించారు. ఈ సందర్భంగా బోరుమిత్ర టీం మాట్లాడుతూ రైతు యొక్క ప్రతి అడుగులో అతనితో మిత్రుల ఉండటం మా లక్ష్యం, తక్కువ ఖర్చుతో మోటర్ పూర్తి రక్షణతో పాటు త్వరితగతిగా టెక్నీషియన్ సేవలను అందించడం ద్వారా రైతులకు భారం తగ్గించడం మా ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్ మిత్ర చైర్మన్ శశిధర్, వివేకానంద, సాయి, నవీన్ రవికుమార్, మేనేజర్ నగేష్, మెకానికులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహబంధానికి నిదర్శనం

## చిన్ననాటి మిత్రునికి చేయూత



ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005%-%06 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్‌లో చదివిన చిన్ననాటి మిత్రుడు కొత్తొజు వెంకటేష్ అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. మిత్రత్వానికి నిదర్శనంగా 2005 - 06 బ్యాచ్ అందరూ ఏకమై, తమ వంతు సహాయంగా వెంకటేష్ ఇంటికి వెళ్లి కావలసిన నిత్యావసర సరుకులు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులు జీవితాంతం మిత్రులు గానే ఉండాలి, మనలో ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు అందరం కలసి చేయూత ఇవ్వడం మన బాధ్యత అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న మంగ అరవింద్, వస్పురి సంపత్ కుమార్, ఎలుగల నరేష్,జూకంటి కృష్ణ,కుందెన చైతన్య,దొంకేన కిశోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తనకి సహాయం 2005%-%06 టెన్త్ బ్యాచ్ మిత్రులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ కమిటీ ఏర్పాటు





ఆలేరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం భూమి పూజ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులు కొలుపుల హరినాథ్, అధ్యక్షులు కొంచెం ఆంజనేయులు, ఉపాధ్యక్షులు యాట రాము, బరిగే శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి పొన్నం శంకర్, ప్రధాన కార్యదర్శి యాట సతీష్, కార్యనిర్వహణ సభ్యులు పూల శ్రవణ్, ఏదుల రాజు, భీమేష్, కరుణాకర్, కార్యవర్గ సభ్యులు నీలం నరేష్,అంకర్ల యాదగిరి, పొన్నం బాలయ్య,సలహాదారులు పూల నాగయ్య,మధు ముదిరాజ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ఈ ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తి చేసి, ప్రతి సంవత్సరం ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్ ప్రారంభం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలం చిమిర్యాల గ్రామంలో ఐకేపీ సెంటరును శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు, ఆర్‌డివో సూర్యనారాయణ,నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎమ్ ఆర్ ఓ వా జిత్ అలీ, కోదాడ



మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఏ ఓ రజనీ, మండల అధ్యక్షుడు తూమాటి వర ప్రసాద్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ కొత్తా రఘుపతి, గురవయ్య, రంగారావు, పాలకీ సురేష్, సెరబండరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్లపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు ఇరువైపులా

# చెట్లను తన సొంత ఖర్చులతో తొలగింపు

### భీమనపల్లి శ్రీను



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం ఉట్లపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా కంప చెట్లతో నిండిపోయి ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. దీంతో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భీమనపల్లి శ్రీను తన సొంత ఖర్చులతో సుమారు 3 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపుల చెట్లను తొలగించాడు. దీంతో రోడ్డు విశాలవంతంగా మారడంతో గ్రామస్తులు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గాదెపాక బిక్షం, జక్కు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

## కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో వీకెండ్ సెలవులు రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది.వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు,ఆలయ మాఢ వీధుల్లు,కళ్యాణకట్ట, పుష్కరిణి, కొండపై బస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడు తున్నవి.. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. పీవీ సింధు ఒలింపిక్ ఛాంపియన్ వారు కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ స్వామి వారి నిత్యకల్యాణ మహోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు పిచ్చి మొక్కల తొగిస్తున్న విద్యుత్ సిబ్బంది





గుర్రంపోడ్, మేజర్ న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను విద్యుత్ సిబ్బంది శని వారం తొలగించారు. విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా బాటలో భాగంగా మండల కేంద్రంలో ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అవి ట్రాన్స్ ఫార్మర్ తీగలకు తాకి విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గిస్తున్నాయి. అట్టి మొక్కలును మా విద్యుత్ సిబ్బందితో పూర్తిగా తీసివేయడం జరిగిందని అని అన్నారు. ఈ కార్యకర్మంలో లైన్ ఇన్పెక్టర్లు ప్రతాపడ్డి, పూలు సింగ్, అసిస్టెంట్ లైన్మెన్లు సైదులు, హరి ప్రసాద్, ఆర్టిటిజెన్ రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# అందరి ఏకాభిప్రాయంతో డిసిసి అధ్యక్షుడి ఎన్నిక

## ఏఐసీసీ పర్యవేక్షకుడు శరత్ రౌత్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరు ఏకబిప్రాయంతో నూతన పిసిసి అధ్యక్షుడు ఎన్నిక జరుగుతుందని ఏఐసీసీ పర్యవేక్షకుడు ఒడిస్సా మాజీ మంత్రి శరత్ రౌత్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు ప్రకటించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన డిసిసి అధ్యక్షుడి ఎన్నిక కోసం ఏఐసిసి పర్యవేక్షకుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ముఖాముఖి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రం ఫంక్షన్ హాల్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓడిశా రాష్ట్ర మాజీ మంత్రి ఏఐసీసీ పర్వవేక్షకులు శరత్ రౌత్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,డీసీసీ అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి లి తదితరులు పాల్గొనగా ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండల నాయకుల తో పర్వవేక్షకులు శరత్ రౌత్ ముకముఖిగా అభిప్రాయం సేకరణ చేశారు.ఈ అభిప్రాయం మేరకు డీసీసీ అధ్యక్షుడి ఎంపిక చేయనున్నారు.



# బంద్ ప్రశాంతం



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. బీసీల న్యాయమైన ఆకాంక్షలకు ఏర్పడ్డ అడ్డంకులను నిరసిస్తూ శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం భువనగిరిపట్టణ, మండల కమిటీ పూర్తి మద్దతును ప్రకటిస్తూ బంధులో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలకు న్యాయంగా దక్కవలసిన 42 శాతం వాటాను ఎట్టి పరిస్థితుల్లో కూడా తప్పనిసరిగా దక్కాలి ఎట్టి పరిస్థితుల్లో వదులుకో బోమని మా వాటా మాకు దక్కేంతవరకు నాయి బ్రాహ్మణులు రాష్ట్రవ్యాప్తంగా ముందుండి తెగబడి కలబడి ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని చెప్పి ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఇప్పటివరకు నాయి బ్రాహ్మణులు అసెంబ్లీ మెట్లు కూడా ఎక్కలేని పరిస్థితి ఉందంటే నేడు కొనసాగుతున్న రాజకీయాల పరిస్థితి ఏ రకంగా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వేముల సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి వలి పట్టణ అధ్యక్షులు పత్తేపురం మహేందర్, ఉపాధ్యక్షులు రాచమల్ల మురళి, ప్రధాన కార్యదర్శి కనుగంటి ప్రేమ్, కార్యదర్శి కంటేశ్వరం విశాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలో బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి



అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీలు, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా ముగిసింది బంద్‌కు వ్యాపార వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు సమస్త ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ, ఉద్యోగ భద్రతకు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి, బిఎస్పి మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, మాజీ ఎంపీపీ నూతి రమేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్ర, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షులు బాలాచారి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బత్తిని బిక్షపతి, కెవిపిఎస్ జిల్లా నాయకులు దుబ్బ లింగం, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు నాన్న చర్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి సత్తిరెడ్డి,శేర్క్ శివయ్య, బోళ్ళ శ్రీనివాస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, తస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేష్, బాతరాజు బాల రాజు, సిపిఎం మండల నాయకులు గర్దాస్ నరసింహ, కొండూరు సత్తయ్య, సిపిఐ నాయకులు బోడ సుదర్శన్, ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, బోడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, బీసీ సంఘం నాయకులు దిలీప్, మేర సంఘం అధ్యక్షులు సోమేష్, అజయ్, శంకరయ్య, మస్క నరసింహ, పాల్గొన్నారు.

**ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా నిర్వహించబడింది. వ్యాపారస్తులు సంపూర్ణంగా బంద్‌కు సహకరించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు అఖిలపక్షంగా కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, బీసీ జనాభా ప్రకారం స్థానిక సంస్థల్లో పాటు విద్య, ఉద్యోగాలు, రాజకీయ చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జంగ స్వామి, భోగ శ్రీనివాస్, గడ్డం నాగరాజు, మామిడాల అంజయ్య, మాసాపేట రాజు, దాసరి ఆంజనేయులు, నమిలే రాజయ్య, ఆరె.మల్లేష్ గౌడ్, చాడ రాజు, పోతు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కోసం





నిర్వహిస్తున్న బంధుకు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ నాయకులతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బంధును విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సామజిక ఎమ్మెల్యేన్యాయాన్ని అందించాలి అనే మా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ లక్ష్య సాధనలో భాగంగా మా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి బలమైన సంకల్పంతో దేశంలోనే మొట్టమొదటి సారి సంపూర్ణ కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అందించేందుకు ప్రత్యేక బిల్లును తీసుకొని రావడం జరిగింది. రాష్టంలో వెనుకబడిన వర్గాలకు సామజిక న్యాయం అందించే వరకు మా ప్రజా ప్రభుత్వం పోరాడుతుందని తెలియజేసారు. నిర్వహించిన ఈ బందుకు మద్దతుగా వేలాదిగా తతరలివచ్చిన నాయకులు, కార్యకర్తలకు, కుల సంఘాల నాయకులకు, వ్యాపారస్థులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

**కోదాడ :** బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో



42% రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం చేపట్టిన బంద్ శనివారం కోదాడలో విజయవంతమైంది. కోదాడలో కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన, మైనార్టీ, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి తరలివచ్చి షాపులను బందు చేయించి ధర్నా నిర్వహించారు. సమాజంలో 60 శాతం ఉన్న బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మినమేషాలు లెక్కబెట్ట కుండా రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలన్నారు. ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పార సీతయ్య, చింతలపాటి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నుండి మాజీ ఎమ్మెల్యే గొల్ల మల్లయ్య యాదవ్, సిపిఐ నాయకులు మేకల శ్రీనివాస రావు సిపిఎం నాయకులు ముత్యాలు, బిజెపి నాయకులు నారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతా బాబు మాదిగ ఏపూరి రాజు మాదిగ బహుజన వేదిక నాయకులు కస్తూరి రాములు తోపాటు అన్ని పార్టీల బీసీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**భువనగిరి ప్రతినిధి :** బీసీలకు 42% రిజర్వేషన్ సాధనకై తెలంగాణ వ్యాప్తంగా



బంద్ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో బీసీ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ వివిధ కుల సంఘాలనాయకులు బందులో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది వ్యాపారస్తులు కూడా స్వచ్ఛందంగా బంద్ చేసి విజయవంతం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ మాట్లాడుతూ బీసీలకు జనాభా సంఖ్య ఆధారంగా ఎక్కువగా ఉన్నప్పటికీ 42 శాతానికి అంగీకరిస్తూ రిజర్వేషన్ కల్పించాలని మన ముఖ్యమంత్రి గారు ఏదైతే 42% బీసీ రిజర్వేషన్ ఇవ్వాలని సంకల్పంతో ముందుకు సాగుతుంటే మరి కొందరు దీనికి అడ్డుపడుతూ కోర్టులో కేసు వేసి మరియు కేంద్ర బిజెపి సర్కార్ కూడా బీసీల 42 శాతం రిజర్వేషన్ పై ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా దీనిపై డ్రామా చేస్తురని బిజెపి వల్లనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆగిందని అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధించటానికి అవసరమైతే ప్రాణ త్యాగాలకు కూడా వెనుకాడబోమని బెండ శ్రీకాంత్ గారు అన్నారు..ఇట్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఉద్యోగుల ఉద్యోగ సంఘాల నాయకులు మాటూరి అశోక్ మరియు దేవరకొండ నరసింహ చారి సాబర్కార్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల కుమార్. మల్లేష్ యాదవ్. మంద గణేష్. ఎండి ఫసీ ఒద్దీన్ .రత్న రాజశేఖర్.గుజ్జ రంజిత్. ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్. ఆర్య.తదితరులు పాల్గొన్నారు.

**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బీసీ బంద్



కార్యక్రమం విజయవంతం అయ్యింది.బీసీల రిజర్వేషన్లు, హక్కులు సాధించే వరకు ఉద్యమిస్తామని అత్యవసర సేవలు మినహా రాష్ట్రవ్యాప్తంగా బంద్ కొనసాగింది. బస్సులు డిపోలకే పరిమితం కాగా, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపాయి. డిమాండ్ బీసీలకు న్యాయమైన వాటా లభించే వరకు పోరాటం కొనసాగిస్తామని బీసీ సంఘాలు స్పష్టం చేశాయి. ఈ బంద్ ద్వారా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. వారు నినదించారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బీసీ సంక్షేమ సంఘం, ముదిరాజ్ సంఘం, ఎమ్మార్పిఎస్, నాయకులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** కేంద్ర ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును





ఆమోదించాలని శనివారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, టిడిపి, సిపిఐ, సిపిఎం బిసి అఖిలపక్ష నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి బిసి రిజర్వేషన్ వెంటనే ఆమోదించాలని నిరసన తెలియజేస్తూ యాదగిరిగుట్ట మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిద పార్టీల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలు, బీసీలు రాజకీయంగా ఎదగాలంటే బీసీ రిజర్వేషన్లు వెంటనే ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకపోతే పెద్ద ఎత్తున అన్ని సంబంధ వర్గాలతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# నాంపల్లి కోర్టులో హాజరైన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమంగా నమోదైన రాజ్ భవన్ ముట్టడి కేసుల్లో భాగంగా శనివారం నాంపల్లి కోర్టులో ఎమ్మెల్యేతో పాటు బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ హాజరైనారు.

# పోరాటాల ద్వారానే హక్కులు సాధించబడతాయి

**- జిల్లా అధ్యక్షులు బానోత్ నాగేశ్వరరావు**



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ గిరిజన సంఘం మిర్యాలగూడ మండల మూడవ మహాసభ పట్టణంలో అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి సంఘం జిల్లా అధ్యక్షులు భానోత్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ సమాజంలో పోరాటాల ద్వారానే అన్ని హక్కులు సాధించబడతాయని వారు పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలు వచ్చినా, సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు పెరిగిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద చదువుతున్నటువంటి విద్యార్థులకు న్యాయం జరిగిన ఇదంతా పోరాటాల ద్వారానే సాధ్యమైందని పోరాటాల ద్వారానే ప్రభుత్వాలు దిగి వస్తున్నాయని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సోయం బాబూరావు తెల్ల వెంకటరావు లాంటి సమాజ వ్యతిరేకులు గిరిజన తెగల మధ్య వైరుధ్యాలను సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని వారి కుట్రలను ఎప్పటికప్పుడు గిరిజన సమాజం, గిరిజన తెగలు తిప్పి కొట్టాలని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి నిధులు ఇవ్వకుండా మొండి చెయ్యి చూపెట్టిందని తక్షణమే ఈ ప్రభుత్వానికి గిరిజన సమాజం పట్ల ఏమైనా చిత్తశుద్ధి ఉంటే గ్రామపంచాయతీలుగా మారినటువంటి తండాలను రెవిన్యూ గ్రామాలుగా ప్రకటించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తదనంతరం మిర్యాలగూడ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా ధరావత్ రవీందర్ మండల కార్యదర్శిగా ధీరావత్ రవి నాయక్ ఉపాధ్యక్షులుగా ధనావత్ రవి సహాయ కార్యదర్శిగా బాధావత్ శ్రీను మోతిలాల్, బాలాజీ తదితరులను కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఈ మండలంలో ఉన్నటువంటి గిరిజను ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# రైతుల విషమంలో నిర్లక్ష్యం చేయరాదు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ః ధాన్యన్ని ఏప్పటి కప్పుడు మిల్లులకు పంపించాలని, రైతుల విషయంలొ ఎటువంటి వహించవద్దని డిఆర్‌డిఓ నాగిరెడ్డి అధికారులకు సూచించారు. శనివారం పట్టణ కేంద్రంలొని ఐకేపి నిర్వహిస్తున్న ఎఎంసి సెంటర్ ను ఆకస్మిక తనిఖి ఆయన చేశారు. కార్యక్రమంలొ సిసి నర్సింహ కమిటి సభ్యులు ఎఎంసి కార్యదర్శి పాల్గోన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మునుగోడు వాసి

**- నామినేషన్ దాఖలు చేసిన మాదగోని**




మునుగోడు, మేజర్‌న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో మునుగోడు మండలం రత్తిపల్లి గ్రామానికి చెందిన మాధగోని వెంకటేశ్వర్లు గౌడ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగారు. శనివారం ఆయన రిటర్న్ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ జనసేవే నా ధ్యేయం అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. గతంలో మునుగోడు ఎమ్మెల్యే ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసి కొన్ని ఓట్లు సాధించానని పేర్కొన్నారు మునుగోడును నియోజవర్గ కేంద్రంలో ఆర్డీవో కార్యాలయాన్ని మున్సిపాలిటీగా ప్రకటించాలని దీక్ష చేశానని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలకు న్యాయం చేయడం నా లక్ష్యం అని తెలిపారు.

# బిజెపి తీర్థం పుచ్చుకున్న యంపల్ల రవి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్వల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త యంపల్ల రవి శనివారం బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొత్త శంకర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య యంపల్ల రవికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ "ప్రజాసేవకు కట్టుబడి ఉన్న ప్రతి ఒక్కరికీ బీజేపీలో గౌరవం ఉంటుందన్నారు. బలమైన నాయకత్వం కింద పార్టీని గ్రామస్థాయికి విస్తరించడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, మండల నాయకులు బీసం కృష్ణ, జక్కల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మాధ్యేయం

రాజపేట,మేజర్ న్యూస్: బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం రాజపేట మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ బంద్ లో బీసీ సంఘం తో పాటు బీజేపీ,కాంగ్రెస్, సీపీఐ,ఎమ్మార్పీఎస్,వివిధ కుల సంఘాల నేతలు, జూకంటి ప్రవీణ్ కుమార్,నమిల మహేందర్ గౌడ్,మేక రమేష్,చిగుళ్ల లింగం,ఇంజ మహేష్ లు మాట్లాడుతూ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. నేడు నిర్వహించిన బీసీ బందు ఆరంభం మాత్రమేనన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ సమాజం సంగటితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, వర్తక వ్యాపార, వాణిజ్య సంస్థలను బంధు చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు నమిల కేదారి గౌడ్, మోత్కుపల్లి ప్రవీణ్,దాచేపల్లి రాజు,వస్పురి సుధాకర్, దాచేపల్లి శ్రీను,రాంగల్ల శ్రీను,మూల పోచయ్య,చిమ్మి సత్యనారాయణ,ఉచింతల నరేష్,కొక్కొండ సిద్దులు, గవ్వల సిద్దేశ్వర్,సిహెచ్ లక్ష్మణ్,రాజు, కాకల్ల నవీన్,ఇరేని శ్రీధర్, అరేనీ నవీన్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందు సంపూర్ణ మద్దతు

**అఖిలపక్ష నాయకులు**



చింతపల్లి, మేజర్‌న్యూస్ : బీసీ బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయా పార్టీల నాయకులు తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంతో పాటు, గోడకొండ్ల, మాల్ వెంకటేశ్వర నగర్‌లో బందులో పలువురు నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, తెలంగాణ టిడిపి నాయకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. బంధు సందర్భంగా ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో పండుగ సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలలో బయలుదేరారు. అదేవిధంగా దీపావళి సందర్భంగా వ్యాపారస్తులు వ్యాపారం లేక దిగాలుగా కూర్చున్నారు. సాగర్ హైవే మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేశారు. వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఆలేరు మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- రైతులతో మాట్లాడిన కలెక్టర్**

**- మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష**





ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ హనుమంత రావు మార్కెట్‌కి ఇప్పటివరకు ఎంత మేరకు ధాన్యం చేరింది, ఎంత కొనుగోలు పూర్తయింది అనే వివరాలను సంబంధిత అధికా రుల నుంచి అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో అక్కడ ఉన్న సిబ్బంది, రైతులతో కూడా మాట్లాడి కొనుగోలు విధానంపై సమగ్ర అవగాహన పొందారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతు కిష్టయ్యతో మాట్లాడారు. మీరు ఎన్ని రోజుల క్రితం ధాన్యం తీసుకువచ్చారు? అధికారులు ఎవరైనా ఇబ్బందులు పెట్టారా? ధాన్యం తూర్పార పట్టడానికి మిషన్ ఉచితంగానే ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించి వివరాలు తేలుకున్నారు. దానికి కిష్టయ్య స్పందిస్తూ "మూడు రోజుల క్రితం మార్కెట్‌కి ధాన్యం తీసుకువచ్చాను. అధికారులు సమయానికి వచ్చి ధాన్యం ఆరబోసే పనులు పూర్తి చేసి, తూకం వేసి, లారీ ద్వారా లోడ్ చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు అని తెలిపారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తక్కువ ధరలకు అమ్ముకుని నష్టపోకూడదనీ, ప్రభుత్వం రైతుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించింది. ధాన్యానికి మద్దతు ధర నిర్ణయించబడింది. రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలనీ, కొనుగోలు పూర్తయిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయి అని తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా వ్యవసాయ శాఖ,మార్కెట్ యార్డ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.